# ఈ మాయా గర్భం మోయనక్కరలేదు!




కొన్ని ఆలోచనలు అసాధ్యం అనిపిస్తాయి. వాటిని వింటేనే ఒళ్లు జలదరిస్తుంది. కావాలంటే ఈ ప్రకటన చదవండి- 'మీకు సంతానం లేదని విసిగిపోయారా! ఎలాంటి నొప్పీ లేకుండా పిల్లల్ని కనాలని అనుకుంటున్నారా? అందమైన, తెలివైన బిడ్డ కావాలని కోరుకుంటున్నారా? అయితే మమ్మల్ని సంప్రదించండి. 9 నెలల్లో పండంటి బిడ్డను అందిస్తాం. ఫోన్ ద్వారా నిరంతరం మీ శిశువు ఎదుగుదలను చూసుకునే వెసులుబాటు కూడా కలదు. ఈఎమ్ఐ సౌకర్యం కూడా ఉంది'.

ఆశ్చర్యం, కోపం, అనుమానం లాంటి ఉద్వేగాలను కలిగించే ప్రకటన కదా ఇది! కాస్త నాటకీయంగా తోచినా, ఓ పదేండ్లలో ఇలాంటి మాటలు వినేందుకు సిద్ధమైపోండి. ఎందుకంటే కృత్రిమ గర్భధారణ అనూహ్యమైన మజిలీలను చేరుకోనుంది. ఆ దారిలో ఎన్నో సవాళ్లనూ ఎదుర్కోబోతున్నది. అదే కనుక జరిగితే... మానవ జాతి ఇప్పటివరకూ చూసిన అత్యద్భుత ఆవిష్కరణ ఇదే కావచ్చు! లేదా సమాజపు తీరునే మార్చేసే మజిలీగానూ మారవచ్చు!! ఇంతకీ ఏమిటీ కృత్రిమ గర్భం, అందులో ప్రయోగాలు ఎంతవరకు వచ్చాయి, వాటిని అమలు చేయడం సాధ్యమేనా, ఇక సవాళ్ల సంగతేంటి... లాంటి ప్రశ్నలన్నింటికీ జవాబు తెలుసుకునే ప్రయత్నమిది.

... కె.సహస్ర